క్లుప్తంగా

జగన్ పాలనలోనే మహిళలకు గౌరవం



ఏఎంసీలో సమావేశమైన ఎంపీపీ శ్రీహరినారాయణరాజు, నాయకులు

ఉండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మహిళలకు సముచిత గౌరవం లభించిందని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి అన్నారు. సోమవారం ఉండి ఏఎంసీలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఏఎంసీలో నిర్వహించే డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాల నిర్వహణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ మండలస్థాయిలో నిర్వహించే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, రణస్తుల మహంకాళి, బ్యాంకు డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, బొడ్డు నాగన్న, గ్రామపార్టీ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, గలావిల్లి ధనుంజయ, ఇల్లాపు వెంకటఅప్పాజీ, ఆకుల పైడిరాజు, కలిశెట్టి పెద్దిరాజు పాల్గొన్నారు.

వేగంగా ఆలయ నిర్మాణం

ఆకివీడు: స్థానిక అనాల చెరువు గట్టు వద్ద అతి పురాతన వల్లీ దేవ సేనసమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వచ్చే నెల 20వ తేదీన ఆలయ పునఃప్రతిష్ఠ పూజల సందర్భంగా ఆలయం వద్ద భక్తుల కోసం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేయనున్నారు. ఆకివీడు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేగేశ్న కృష్ణంరాజు అఖండ అన్నసమారాధనకు రూ.3,01,116 విరాళం అందజేయనున్నట్టు ప్రకటించారని ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు నేరెళ్ల రామకృష్ణ, మోటుపల్లి కృష్ణ, జంపన సుబ్రహ్మణ్యం రాజు (జేఎస్సార్) సోమవారం తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ పనులు రూ. 2 కోట్ల వ్యయంతో వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దేవాలయం చుట్టూ, గోడలపైన విగ్రహాల తయారీ పూర్తయిందని, రంగులు వేస్తున్నట్టు చెప్పారు. ఆలయ నిర్మాణానికి దాతలు విరివిగా విరాళాలు అందజేసినందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

దేశానికి ఆదర్శంగా సీఎం జగనన్న పాలన

- అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత
- ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్
- అట్టహాసంగా ఆసరా సంబరాలు



పాలకోడేరు వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ చిత్రంలో పీవీఎల్, పిల్లం గోళ్ళ శ్రీలక్ష్మి, గూడూరి ఉమాబాల



పాలకోడేరులో సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా సంఘ సభ్యులు, చిత్రంలో పీవీఎల్ తదితరులు

పాలకోడేరు: దేశంలో ఎక్కడా అమలు చేయనన్ని పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేసి చరిత్ర సృష్టించిన ఘనత మన సీఎం జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ పేర్కొన్నారు. పాలకోడేరులో వైఎస్సార్ ఆసరా సంబరాలు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు సోమవారం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, సాహిత్య అకాడమీ చైర్ పర్సన్, నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు పిల్లం గోళ్ళ శ్రీలక్ష్మి, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడుతూ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ సీఎం జగనన్న దివంగత నేత వైఎస్సార్ బాటలో ఆదర్శ పాలన సాగిస్తున్నారని అన్నారు. నవరత్న పథకాల ద్వారా పేదల ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. 2014లో డ్వాక్రా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని గుర్తు చేశారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు మాట్లాడుతూ ప్రతి మహిళను లక్షాధికారి చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగనన్న నిలబెట్టుకున్నారన్నారు. అమలు చేసిన ప్రతి పథకంలోనూ మహిళలను భాగస్వాములను చేశారన్నారు. ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపు పక్కా అని పీవీఎల్ ప్రకటించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరలా వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. నరసాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ నరసాపురం పార్లమెంటు నియోజకవర్గంలో ఎంపీ సీటు ఎప్పుడూ పారిశ్రామికవేత్తలు, బాగా డబ్బున్న వారికి ఇచ్చారు. మొట్టమొదటిగా వెనుకబడిన తరగతికి చెందిన మహిళకు ఎంపీ సీటు కేటాయించడం చాలా గొప్ప విషయమని ఆమె అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అధికారంలో సమాన ప్రాతినిధ్యం ఉండాలన్న ఆశయంతో సీఎం జగనన్న కృషి చేస్తున్నారని అన్నారు. మీ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ మీ మనసులు గెలుచుకుంటానని గూడూరి ఉమాబాల హామీ ఇచ్చారు. సాహిత్య అకాడమీ చైర్పర్సన్, ఉండి నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలను, అగ్ర కులాల్లోని పేదలందరికీ సమన్యాయం చేస్తూ వైఎస్ జగన్ పాదర్శక పాలన సాగిస్తున్నారని అన్నారు. జగనన్నకు మనమంతా అండగా నిలవాలని కోరారు. నరసాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ స్వయంగా అందర్నీ పలకరిస్తూ ఆహార పదార్థాలు వడ్డించారు. పాలకోడేరు మండలం నుంచి భారీ ఎత్తున 7వేల మంది నాలుగో విడత ఆసరా సంబరాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ భూపతి రాజు చంటిరాజు, జెడ్పీటీసీ పెద్దిశెట్టి లక్ష్మీతులసి సుబ్రహ్మణ్యం, ఉండి ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి నరేంద్ర రాజు, సాగిరాజు హరి వర్మ, పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, దెందుకూరి వెంకటరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, భూపతి రాజు వంశీకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, పాలా రాధాకృష్ణ, బొక్కా రాంబాబు, పెన్మత్స సీతారామరాజు, గోడి భూషణం, ఐకేపీ ఏపీఎం భారతి సీసీలు కట్టా మాధవి, శారద సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

తహసీల్దార్లు, ఎంపీడీవోలు బాధ్యతల స్వీకరణ



కాళ్ల తహసీల్దార్ శ్రీదేవి



పాలకోడేరు తహసీల్దార్ కె.నాగార్జున



భీమవరం ఎంపీడీవో వెంకటరమణ



ఆకివీడు ఎంపీడీఓ రామకృష్ణ

కాళ్ల: కాళ్ల తహసీల్దార్‌గా ఎస్.శ్రీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా పని చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకిరణ్, వీఆర్వో, వీఆర్ఏలు, చౌక డిపో డీలర్లు, ఎండీయూ, పలు శాఖల అధికారులు తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

పాలకోడేరు తహసీల్దార్‌గా నాగార్జున

పాలకోడేరు: పాలకోడేరు తహసీల్దార్‌గా కె నాగార్జున సోమవారం బాధ్యతలు చేపట్టారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పని చేస్తున్న నాగార్జున ఎన్నికల బదిలీలో భాగంగా ఇక్కడికి వచ్చాడు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన షేక్ హుస్సేన్ పి గన్నవరం తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నాగర్జునను డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణ రాజు, ఆర్ఐ ఎం నాగభూషణం నాయుడు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

వీరవాసరం తహసీల్దార్‌గా సుశీల దేవి బాధ్యతల స్వీకరణ

వీరవాసరం: వీరవాసరం తహసీల్దార్ జి సుశీల దేవి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ మేడిద సుందర్ రాజు బదిలీపై నాగాయలంక వెళ్లారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు నుంచి బదిలీపై సుశీలదేవి వీరవాసం వచ్చారు.

నూతన ఎంపీడీవోగా వెంకటరమణ

భీమవరం అర్బన్: భీమవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బీకేఎస్ఎస్ వెంకటరమణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై వచ్చారు. గత ఎంపీడీవో కె. వెంకటలక్ష్మీ తూర్పుగోదావరి జిల్లా రాయవరం ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకట రమణను సీనియర్ అసిస్టెంట్ త్రినాథ్, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో వెంకటరమణ మర్యాదపూర్వకంగా ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజును కలిశారు.

ఎంపీడీఓగా రామకృష్ణ బాధ్యతలు

ఆకివీడు: స్థానిక మండల పరిషత్ అధికారిగా వై. రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా పామర్రు ఎంపీడీఓగా పనిచేసిన ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ కందుల వాణి తూర్పుగోదావరి జిల్లా కొత్తపేటకు బదిలీ అయ్యారు.

ఉండి తహసీల్దార్‌గా శ్రీనివాస్



ఉండి తహసీల్దార్ శ్రీనివాస్

ఉండి: మండల తహసీల్దార్‌గా కే శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌వీఎస్ నాయుడు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం నుంచి ఉండికి బదిలీపై వచ్చారు. ఇదే స్థానంలో గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన వై శ్రీనివాస్ కృష్ణా జిల్లా గుడ్లవల్లేరుకు బదిలీ అయ్యారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని డిపోమేనేజర్ యేలూరి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. బస్సు కాంప్లెక్స్‌లో గిఫ్ట్ బాక్స్‌లో ప్రయాణీకులు వేసిన కూపన్‌లు ఆధారంగా సోమవారం లక్కీ డ్రా తీశారు. జంగారెడ్డిగూడెం, ఆచంట, గణపవరం, భీమవరం రూట్లల్లో ప్రయాణం చేసిన వారి వివరాలు ఆధారంగా విజేతలకు బహుమతులు అందజేశారు.

భీమవరంలో మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

భీమవరం: మార్చి 9న భీమవరం కోర్టు సముదాయాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు భీమవరం మూడవ అదనపు జిల్లా జడ్జి పి శ్రీసత్యాదేవి చెప్పారు. ఆయా కోర్టుల్లోని సివిల్, క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యాదేవి చెప్పారు.

కృష్ణమూర్తి మరణం తీరని లోటు

ఆకివీడు: రైతుగా, స్నేహశీలిగా అందరితో కలిసిమెలిసి జీవించిన కేశిరెడ్డి కృష్ణమూర్తి మరణం తీరని లోటని క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు, టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు అన్నారు. ఆయన కుమారులు స్థానిక మాదివాడలోని త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, దిలీప్‌ను సోమవారం వారు పరామర్శించారు. తొలుత కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఏఎంసీ మాజీ చైర్మన్‌లు మోటుపల్లి గంగాధరరావు, ఎండీ. మస్తాన్ ,జగ్గరోతు విజయ్‌కుమార్, మోరా జ్యోతి, గుండాబత్తుల సుబ్బారావు(యేడ్), శిరపు శ్రీనివాస్, నిమ్మల నాగు తదితరులున్నారు.

ప్రజలను చైతన్యవంతులను చేయడంలో గరికపాటి ధన్యుడు



భీమవరంలో గరికపాటి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం: కళలు ప్రజల కోసమేనని నమ్మిన గరికపాటి రాజారావు స్వాతంత్రోద్యమంలో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సీతారామ్‌ప్రసాద్ అన్నారు. సోమవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో గరికపాటి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా గరికపాటి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళా రంజని వ్యవస్థాపక అధ్యక్షుడు జవ్వాది దాశరధి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి కళాకారులు తిరుమాని కామేశ్వరరావు, నాగిడి శాంతమూర్తి, ఎం శ్రీనివాసరావు, కాటి వెంకటరత్నం పాల్గొన్నారు.

బీసీ కుల గణన చేపట్టాలి

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టిన మాదిరిగానే.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీ కుల గణన చేపట్టాలని బీసీ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. పాలకొల్లు మండలం పూలపల్లి గౌడ, శెట్టిబలిజ కమ్యూనిటీ భవనంలో సోమవారం ఏర్పాటుచేసిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నియమించిన బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించాలని కోరారు. బహుజన కులాల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. యువత, మహిళలు ప్రజా సంఘాల్లో చురుకైన పాత్ర పోషించడానికి ముందుకు రావాలని కోరారు.

పట్టణ, మండలాల కమిటీల ఎంపిక

ఈ సందర్భంగా పట్టణ, మండలాల కమిటీలను వెంకటేశ్వరరావు ప్రకటించారు. బీసీ ప్రజా సంక్షేమ సంఘం పాలకొల్లు నియోజకవర్గ అధ్యక్షుడిగా గానుబోయిన దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా గుబ్బల నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షుడిగా బొక్కా గంగాధరరావు, ఉపాధ్యక్షుడిగా ధనకొండ సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా వాసా చినకోట గణేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడిగా కాండ్రేకుల సత్యనారాయణ, పాలకొల్లు మండల అధ్యక్షుడిగా కుక్కల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడిగా కట్టా సునీల్‌కుమార్, మహిళా విభాగం పట్టన అధ్యక్షురాలుగా ముంగండ సురేఖ, ఉపాధ్యక్షురాలుగా గౌరీలను నియమించారు. వీరికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దొంగ కృష్ణ, చిప్పాడ చంద్రశేఖర్, మల్లుల వరలక్ష్మి, ముబీనా, జిల్లా అధ్యక్షుడు కుక్కల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కండిబోయిన సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల అదృశ్యంపై కేసు నమోదు

ఉండి: ఒక మహిళ తన కుమారుడు, కుమార్తెతో సహా కనిపించడం లేదంటూ అందిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మహదేవపట్నం గ్రామానికి చెందిన కన్నె పాముల సామ్యూల్ అనే వ్యక్తి తన కుమార్తె దిద్దే మరియమ్మ, మనుమరాలు దిద్దే ప్రత్యూష, మనుమడు దిద్దే నిఖిల్ ఈ నెల 3వ తేదీ శనివారం నుంచి కనిపించడం లేదంటూ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ యెషయా తెలిపారు.

బాల్య వివాహాలు చేయడం నేరం

పాలకొల్లు అర్బన్: బాల్య వివాహాలు చేయడం శిక్షార్హమని ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సూపర్‌వైజర్ ఎన్ మంగ అన్నారు. గవరపేట అంగన్‌వాడీ కేంద్ర ఆవరణలో సోమవారం బేటీ బచావో.. బేటీ పఢావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, ఎంపీటీసీ దొడ్డి ధనలక్ష్మి, మహిళా పోలీస్ శ్రీలత, ఏఎస్ఎం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక హౌసింగ్‌బోర్డు ఎస్వీఆర్ సర్కిల్ వద్ద జంగారెడ్డిగూడెం వెళ్లుతున్న ఆర్టీసీ బస్సును సోమవారం లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు అద్దాలు పగిలిపోయాయి. బస్సును వెంటనే డిపోకు చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం ప్రయాణీకులు వారి గమ్యస్థానాలకు చేరుకున్నారు.

సీఎం జగన్ పాలనలో లబ్ధిదారుల చెంతకే సంక్షేమం

- పెద అమిరం గ్రామ అభివృద్ధికి కృషి
- గడపగడపకు మన ప్రభుత్వంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



పెద అమిరంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందజేస్తున్న పీవీఎల్

కాళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి పరిపాలనలో లబ్ధిదారుల చెంతకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు తెలిపారు. కాళ్ళ మండలం పెద అమిరం గ్రామంలో గడపగడపకు మాన ప్రభుత్వ కార్యక్రమం రెండవ సచివాలయ పరిధిలో రెండవ రోజు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు పొందుతున్న మహిళలంతా పీవీఎల్ నరసింహారాజుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాలని కోరారు. స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కషి చేస్తానని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధిని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో రైతుల, మహిళా పక్షపాతిగా వారి గుండెల్లో సీఎం జగన్ సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేసిన చరిత్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పెదఅమిరంలోని ప్రధాన సమస్య వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పెద అమిరం గ్రామంలో ఇప్పటికే సీసీ రహదారులు, సీసీ డ్రెయిన్లు నిర్మించినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జడ్పీటీసీ పచ్చిగొళ్ళ సోమేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గణేశ్న రాంబాబు, ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్, జవ్వాది సత్యనారాయణ,బిరుదు గద్ద రమేష్, సరాబు ముఖేష్, కాటీక అనందరాజు,నిమ్మల వెంకటరత్నం, పెనుమత్సరంగరాజు, బొత్స ఆచ్చారావ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చిర్లంచర్ల



జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు చిర్లంచర్లను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా చిర్లంచర్ల సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమ వారం భీమవరంలోని ఆర్య వైశ్య యువజన సంఘం భవనంలో నిర్వహించిన జిల్లా సంఘం ఎన్నికలకు వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, గొంట్ల గణపతి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. యలమంచిలి మండలం కట్టు కాలువ గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. సుబ్రహ్మణ్యం 2024 నుంచి 2026 వరకు పదవిలో కొనసాగుతారని చెప్పారు. సుబ్రహ్మణ్యాన్ని మహంకాళి రంగాప్రసాద్ తదితరులు అభినందించారు.

10న భీమవరంలో స్టేట్ ఓపెన్ చెస్ పోటీలు



భీమవరంలో చెస్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రవితేజ తదితరులు

భీమవరం: భీమవరం మునిసిపల్ మాజీ చైర్మన్ దివంగత గ్రంధి వెంకటేశ్వరరావు మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ చెస్ పోటీలు ఈనెల 10న భీమవరం నిర్వహిస్తున్నట్లు చెస్ అసోసియేషన్ నాయకులు తోట భోగయ్య, మాదాసు కిషోర్ చెప్పారు. సోమవారం చెస్‌పోటీల బ్రోచర్‌ను వైఎస్సార్ సీపీ యువనాయకుడు గ్రంధి రవితేజ ఆవిష్కరించిన సందర్భంగా వివరాలను వెల్లడించారు. 10వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గల జీవీఆర్ కల్యాణ మండపంలో పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో విజేతలకు రూ. లక్ష నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్: 90632 24466 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, గమిని పవన్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వీర దుర్గమ్మకు వెండి సమర్పణ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక రామారావుపేట కొత్త కాలనీ వీర దుర్గమ్మ ఆలయంలో అమ్మవారి మకర తోరణం నిమిత్తం దాత సినీ నిర్మాత బన్నీ వాసు 700 గ్రాముల వెండిని సమర్పించుకున్నారు. వాసు తరుపున వెండిని శిద్దిరెడ్డి అప్పారావు, తులా రామలింగేశ్వరరావు చేతులు మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

పింఛన్ అందజేత.. లబ్ధిదారుడి ఆనందం



ముమ్ముడివరప్పాడు నుంచి వచ్చి దుంపగడపలో లబ్ధిదారుడికి పింఛను అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ పులపర్తి శ్రీనివాసరావు

ఆకివీడు: మానవత్వం ఉట్టిపడేలా 82 కిలోమీటర్ల దూరం ప్రయాణించి లబ్ధిదారుడికి పింఛను సొమ్ము అందించిన తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరప్పాడు వెల్ఫేర్ అసిస్టెంట్ పులపర్తి శ్రీనివాసరావు సేవలను పలువురు అభినందించారు. వివరాల్లోకి వెళ్లితే.. రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడుకి చెందిన చీమల సత్యనారాయణ వృద్ధుడు. అతని కుమారుడు మండలంలోని దుంపగడప గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండగకు సత్యనారాయణ కొడుకు వద్దకు వచ్చాడు. తిరిగి ఇంటికి వెళదామనుకునే లోపే అనారోగ్యానికి గురై కొడుకు ఇంటి వద్దే ఉండిపోయాడు. దీంతో ఫిబ్రవరి నెల పింఛను సొమ్ము తీసుకునేందుకు అవకాశం లేకపోయింది. విషయం తెలుసుకున్న ముమ్మిడివరప్పాడు వెల్ఫేర్ అసిస్టెంట్ పులపర్తి శ్రీనివాసరావు సోమవారం దుంపగడపలోని శ్రీనివాస్ ఇంటికి వచ్చి సత్యనారాయణకు వృద్ధాప్య పింఛను అందేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వలంటీర్ల వ్యవస్థతో పింఛను సొమ్మును ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి ఇస్తుండటం అభినందనీయమని సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సంఘం భవనానికి స్థలం కేటాయింపు

యలమంచిలి: ధన్వంతరి మెడికల్ షాప్స్ అసోసియేషన్ సంఘ భవనానికి అవసరమైన స్థలాన్ని మేడపాడు గ్రామంలో కేటాయించినట్టు వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. సంఘ మండల అధ్యక్షుడు కుమ్మరిపురుగు సూర్యనారాయణ ఇంటి వద్ద సోమవారం ఏర్పాటుచేసిన సంఘ సమావేశంలో గోపి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేటాయించిన స్థలంలో భవన నిర్మాణం ప్రారంభిస్తే ఎన్నికల అనంతరం రూ.25 లక్షలు వరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తటవర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలకొల్లు ఎమ్మెల్యే బంగారు ఉషారాణి పాలకొల్లులో స్థలం కేటాయిస్తే భవనం నిర్మించామని గుర్తుచేశారు. ఇప్పుడు యలమంచిలి మండలంలో కూడా స్థలం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పని చేసే ప్రభుత్వానికి సంఘం తరపున కూడా తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. భవన నిర్మాణం పూర్తయ్యాక ఏటా పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని కృష్ణమూర్తి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పాలకొల్లు ఏఎంసీ డైరెక్టర్ గుర్రాల వెంకట్రావు, మాజీ సర్పంచ్ అద్దాల వాసు దేవరావు, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.